



# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | బుధవారం 28 -05-2025 | సంపుటి : 01 సంచిక :169 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla



మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

## భూభారతి

# పేద రైతులకు చుట్టం

### జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి

మిగతాది 2 లో...

**గాంధీనగర్, మే26 (ఆకాంక్ష ):**
భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ. 24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను

## ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

- భారత రాజకీయాల్లో చెరగని ముద్ర
- ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం



**విజయవాడ, మే27 (ఆకాంక్ష ):**
భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఎపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్

మిగతాది 2 లో...



## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

**హైదరాబాద్, మే27 (ఆకాంక్ష ):**
నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపూరం,

మిగతాది 2 లో...

## ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

### 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే

- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ



**గాంధీనగర్, మే27 (ఆకాంక్ష ):**
భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ

మిగతాది 2 లో...

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

- కెటిఆర్‌కు నోటీసుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- మండిపడ్డ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,మే27(ఆకాంక్ష ):**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు.

మిగతాది 2 లో...



అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమిషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ

## రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులకు శుభవార్త

### జూన్ 2న మంజూరు పత్రాలు అందిస్తాం: సీతక్క

**హైదరాబాద్, మే27 (ఆకాంక్ష ):**
తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద

మిగతాది 2 లో...



## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్



**న్యూఢిల్లీ, మే27 (ఆకాంక్ష ):**
ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి

మిగతాది 2 లో...

## శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి:ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు

**హైదరాబాద్, మే27 (ఆకాంక్ష ):**
ఆఫ్రికన్ ప్రతినిధులను సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ప్రాంతాల్లోని 15 దేశాలకు చెందిన 30 మంది ఆఫ్రికన్ ప్రతినిధులు హైదరాబాద్ పర్యటనదలో భాగంగా





మంగళవారం శిల్పారామం ను సందర్శించారు. ఒగ్గు డోలు బృందంతో అధికారులు ఆఫ్రికన్ ప్రతినిధులు కు స్వాగతం పలికారు. అనంతరం శిల్పారామం లో తెలంగాణ కళా రూపాలను ఆఫ్రికన్ ప్రతినిధులకు ప్రదర్శించారు. కూచిపూడి, ఒగ్గుడోలు, పేరిణి నృత్యాల ను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలకు

మిగతాది 2 లో...

# మనకు హాని కలిగించే చర్యలతోనో సరి



ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే. పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో.. అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉద్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లంటూ' నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు, మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలున్న అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కారు. ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దెదించింది. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మండల వ్యవస్థకు దేశంలోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగుగంగ స్థాపన.. రూ.2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఎన్టీఆర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారు.

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీ-సులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెల్లాడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీ-సులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆనాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంపై దాడి ఘటనపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారని, కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని, కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు.

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ-÷-నతో పాటు- పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ- సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ-, హనుమకొండ తోపాటు- వరంగల్ రూరల్ చుట్టు- పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేముల వాడలలో దాదాపు రెండు గంటలపాటు- వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటమునిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు- పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు- దంచికొట్టింది. దీంతో కొండగట్టు-లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట - గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు.

# రాజీవ్ యువ వికాస్ లబ్దిదారులకు శుభవార్త

యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలని సూచించారు. ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి తప్పు.. రాజ్యంగాన్ని చదవాలని తెలిపింది. ఏ కులం వారికి ఏయే రిజర్వేషన్లు, ఏం హక్కులు ఉన్నాయే తెలుసుకోని వాటిని అమలు చేయాలని చెప్పుకొచ్చింది. ఇలాంటి సమస్య ఎక్కడెక్కడా ఉందో నా దృష్టికి తీసుకురండీ.. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా సర్టిఫికెట్ల సమస్య పరిష్కరించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు లెటర్లు పంపిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. అయితే, నాయక్ పోడ్ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యంగా పేదల పక్షాన ఈ ప్రభుత్వం నిలపడుతుంది.. పోడు భూముల సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి.. నెరవేరే విధంగా చూస్తాను అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేకంగా కొన్ని ఇళ్లు నాయక్ పోడ్లకు అందించేలా మంత్రితో మాట్లాడతాను అని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రం వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇక, ఆదివాసీల త్యాగాలు ఎక్కువ.. ఫలాలు తక్కువ అని మంత్రి సీతక్క తెలిపింది. గిరిజన ప్రాంతాలలో నీరు ఉన్నా.. కానీ, ఆదివాసీలకు ప్రయోజనం లేదు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదివాసీల ఉన్నారు.. ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేక నిధులు ఏర్పాటు- చేయలేక పోతున్నారు.. జాతి, కులగణన లేనప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడం సాధ్యం కాదని వెల్లడించింది. అందరి కులాల దేవుళ్లను గౌరవిద్దాం.. అంతిమంగా మన జాతికి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలను కాపాడుకుందాం.. జాతి గుర్తింపు ఉండాలంటే వేషధారణ ముఖ్యం అని సూచించింది. ములుగు లాంటి ప్రాంతాలలో కాకతీయుల కాలంలో భాష మారింది అని సీతక్క చెప్పారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

## శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి:ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు



మైమరిచిపోయిన డెలిగేట్ లు కళాకారులతో కలిసి నృత్యం చేసారు.

స్టాల్ లను సందర్శించారు. అంతకుముందు ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నగరంలో ఏర్పాటు చేసిన టి -వర్క్ ను సందర్శించి నూతన ఆవిష్కరణ లు తిలకించారు. మైండ్ స్పేస్ లోని హార్న్ బిల్ స్టూడియో ను సందర్శించారు. పిల్లలను ఆకట్టుకునే కార్టూన్, సినిమాలకు గ్రాఫిక్స్ రూపకల్పన పై నిర్వాహకులు ఆఫ్రికన్ డెలిగేట్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా హనుమాన్ సినిమాకు హార్న్ బిల్ సంస్థ అందించిన విజువల్స్ ఎఫెక్ట్ ను తిలకించి చప్పట్లతో నిర్వాహకులను అభినందించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.



# గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో యోగ ప్రాముఖ్యత పై ర్యాలీ




**మచిలీపట్నం, ఆకాంక్ష:** మంగళవారం మచిలీపట్టణం మండలం లోని కానూరు పంచాయతీలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో యోగ యొక్క ప్రాముఖ్యత గురించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చేనెల 21 వ తారీఖున విశాఖపట్నం నందు జాతీయ యోగ డే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచేయుచున్నారని అయన అన్నారు. మన నిత్యం యోగా చేయడం వల్ల శరీరం తేలిగ్గా మారుతుందని,శక్తి స్థాయిలు పెరుగుతాయని ,నాడీ వ్యవస్థకు యోగా అనేది చాలా మంచిదని,ప్రాణాయామం ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి శరీరంలో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుందని ,రోజూ యోగా చేయడం అలవాటు చేసుకుంటే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని ,హృదయ సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అయన అన్నారు.సదరు ప్రోగ్రాం కి దివి మహేష్, బొమ్మిడి పెద ఏడుకొండలు, గోపు వెంకటరమణ,పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, %జతీశీ% గోవిందరాజులు ,బొమ్మిడి కొండా,ఈవన యేసు,బోట్ల సాయి, అంగన్వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, %ఖఅఎ% ఆశ వర్కర్స్, సచివాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ర్యాలీ లో కెయూ .....




**మచిలీపట్నం, ఆకాంక్ష :** యోగాంధ్ర 2025 మాసోత్సవాలు లో భాగంగా జిల్లా యంత్రాంగం నిర్వహించిన ర్యాలీ లో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష లు పాల్గొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ నుండి జిల్లా కోర్టు సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ లో పలు సంఘాలు ప్రతినిధులు, పుర ప్రముఖులు, విద్యార్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు.

# టిడిపి తీర్థం తీసుకున్న తిరువూరు మున్సిపల్ కౌన్సిలర్ మూడు దుర్గారావు.



**పటమట, ఆకాంక్ష:** మంగళవారం ఉదయం అశోక్ నగర్ లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ సమక్షంలో వైసీపీ పార్టీకి చెందిన తిరువూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ మూడు దుర్గారావు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గద్దె అనురాధ తెలుగుదేశం పార్టీ కండువాను దుర్గారావు మేడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ఆకర్షితులై దుర్గారావు పార్టీలో చేరటం మంచి పరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళలా పెద్దపీట వేస్తుందని అన్నారు. తన ప్రాంతం, తనను గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని భావించి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగ ప్రజలకు మంచి చేసేందుకు దుర్గారావుకు అన్ని రకాలుగా ఎంపీ శివనాథ్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ అండగా ఉంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరిన దుర్గారావుకు గద్దె అనురాధ అభినందనలు తెలియజేశారు.

# మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సిబ్బంది స్థానికంగా నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ వినతి



**మచిలీపట్నం, ఆకాంక్ష:** మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది స్థానికంగా నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకొని, తద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చేయాలని ఆస్పత్రి సూపర్ఇంటెండెంట్ ఆశాలత ను కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం కోరారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించవలసిన ప్రొఫెసర్లు, వైద్యులు, స్టాఫ్ నర్స్ లు స్థానికంగా నివాసం ఉండకపోవడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందట్లేదని అభిప్రాయపడ్డారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కాకుండా,వేరే ఊర్లు, జిల్లాల్లో నివాసం ఉండడం చేత అత్యవసర సమయాల్లో రోగులకు అందుబాటులో లేకుండా, ఎక్కువ శాతం కేసులు విజయవాడకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి వైద్య సేవలు అందించవలసిన సంబంధిత సిబ్బంది మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నే నివాసం ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్, డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ నిరంజన్ ల కు మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ నాయకులు ఎం. అన్సారి, చేబోయిన కోటేశ్వరరావు, బోయిన రమేష్, పెద్ది బోయిన సాంబ, ఎం.పవన్, ఎస్సీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి



**మచిలీపట్నం, ఆకాంక్ష** ఈ నెలాఖరికి జిల్లాలోని 6 స్టాక్ పాయింట్లలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. స్టాక్ యార్డ్ వద్ద ప్రజలు ఇసుక కొనుగోలు చేయుటకు వీలుగా కలెక్టర్ అధికారులతో చర్చించి ధరలు నిర్ధారించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వచ్చే వర్షాకాలానికి ప్రజల అవసరాల కోసం 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఎంపిక చేసిన 6 స్టాక్ పాయింట్లలో నిల్వ చేయాలనేది లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.అందులో భాగంగా 6 స్టాక్ పాయింట్లలో చోడవరం, నార్త్ వల్లూరు, పడమటలంక, రొయ్యూరు, రొయ్యూరు సెమీ మేకనైజేడు, శ్రీకాకుళం స్టాక్ పాయింట్ల వద్ద ఇప్పటికే 6,15,987 మెట్రిక్ టన్నులను ప్రజలకు అందుబాటులో సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు.

ఈ నెలాఖరికి 8 లక్షల మెట్రిక్ టన్నుల పూర్తిస్థాయి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.మెట్రిక్ టన్ను ఇసుక 155 రూపాయలుగా నిర్ధారించామని ప్రజలు ఎవరైనా సరే ఆ ప్రకారం పైకం చెల్లించి ఇసుకను తమ ఇంటి అవసరాలకు తీసుకొని వెళ్ళవచ్చన్నారు. సంయుక్త కలెక్టర్ నేతృత్వంలో గనులు, పోలీసు,జలవనరుల శాఖ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఆ కమిటీ ఈనెల 31వ తేదీన అన్ని స్టాక్ యార్డులను తనిఖీ చేసి అక్కడ భౌతికంగాఎంత ఇసుక నిల్వ ఉన్నదో వివరాలు సేకరించి నివేదిక అందజేయాలన్నారు.అంతేకాకుండా ఇసుక స్టాక్ యార్డులను యార్డులనులను తరచూ పోలీస్ వారు తనిఖీ చేసి బీట్ పుస్తకంలో సంతకం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి సత్యనారాయణ, గనులు భూగర్భవనరులు శ్రీనివాస్ కుమార్, ఏజీ కొండారెడ్డి, భూగర్భ జల శాఖ ఏడి జయవర్ధన్, ఆర్డీవో శ్రీనివాస్ రావు, జలవనరుల శాఖ కేసీ డివిజన్ ఈఈ రవి కిరణ్, జీఎస్టీ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఎస్పి సిహెచ్ రాజా తదితర అధికారులు పాల్గొన్నారు

# కష్టాల్లో ఉన్న కార్యకర్తలను గుర్తించే ఏకైక పార్టీ టీడీపీ



- మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే నాని
- కడపలో జరిగిన మహానాడులో అద్భుత ప్రసంగం చేసిన 'కుంచే'

**మచిలీపట్నం, ఆకాంక్ష :** కష్టాల్లో ఉన్న కార్యకర్తలను గుర్తించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే దుర్గా ప్రసాద్ (నాని) అన్నారు. కడప గడ్డపై జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికపై తొలి రోజు 'కార్యకర్తల సంక్షేమం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని బలం కార్యకర్తల రూపంలో టీడీపీకి ఉందన్నారు. కార్యకర్తలను గుర్తించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తను ఆదుకునే పార్టీ కూడా తెలుగుదేశమే అని, అందుకు తానేనన్నారు. గత ప్రభుత్వంలో పేర్ని నాని తనపై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపినా బెయిల్ ఇచ్చి బయటకు తీసుకువచ్చింది పార్టీనే అని భావోద్వేగంతో అన్నారు. కార్యకర్తలను వాడుకుని వదిలేసే పార్టీ టీడీపీ కాదని, వారి సంక్షేమానికి పాటుపడే పార్టీ అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధి ద్వారా ఎంతో మంది కార్యకర్తలను ఆదుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ద్వారా ఎంతో మంది పేద కార్యకర్తల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి నిర్థిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్న పార్టీ కూడా తెలుగుదేశం పార్టీనే అన్నారు. మచిలీపట్నంలో ఏ ఒక్క కార్యకర్తకు కష్టం రాకుండా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర చూసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడం వల్ల 53వేల ఓట్ల మెజార్టీతో కొల్లు రవీంద్రను గెలిపించుకున్నామని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచే నాని తెలిపారు.

# మంగినపూడి బీచ్ లో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి పక్కా ప్రణాళికతో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**విజయవాడ, ఆకాంక్ష :** ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి పక్కా ప్రణాళికతో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులనుఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మంగినపూడి బీచ్, మచిలీపట్నం నగరంలో యోగాంధ్ర కార్యక్రమాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు.దఇందులో భాగంగా ఈనెల 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చాలా కట్టుదిట్టంగా చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా 1000 మంది పాల్గొనుటకు వీలుగా పక్కా ప్రణాళికతో లేఅవుట్



సిద్ధం చేయాలన్నారు. వేదిక, పెద్ద ఆకుపచ్చ తివాచి, యోగా చాపలు, స్తంభాలు, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, డ్రోన్లు, పి ఎస్ సిస్టం, మంచినీరు, స్నాక్స్, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. యోగ గురువులతో కూడా మాట్లాడి ఆ రోజున వారు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రజలు వచ్చేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.డి ఆర్ డి ఏ, మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, ఆశ అంగన్వాడి కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. బీచ్ లో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమానికి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు సంపూర్ణ పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే వచ్చే జూన్ నెల 2 వ తేదీన కూడా 5000 మంది వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు లక్ష్మి టాకీస్ నుండి సాయిబాబా గుడి వరకు ఒకవైపు రహదారిపైనే నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దారి మళ్లించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, డ్వామా డి ఆర్ డి ఏ ఐసిడిఎస్ పీడీలు శివప్రసాద్, హరిహర నాథ్, ఎం ఎన్ వాణి, డీఎస్ఓ పార్వతి, డిపిఓ అరుణ, ఆర్డీవో కే స్వాతి, ఆర్టీవో శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, తాసిల్దార్లు మధుసూదన్ రావు, నాగభూషణం తదితర అధికారులు పాల్గొన్నారు.



# మహానాడుకు కదిలిన 'తూర్పు' పసుపు సైన్యం

## కడప మహానాడు ప్రాంగణంలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

## రూ.3లక్షలను విరాళంగా అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దంపతులు





**పటమట, ఆకాంక్ష :** తెలుగుదేశం పార్టీ పండుగ అయిన మహానాడుకు తూర్పు నియోజకవర్గం నుంచి పసుపు సైన్యం అధిక సంఖ్యలో కదిలి వెళ్ళింది. తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులతో పాటుగా రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల్లోని నాయకులు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు కడపలో జరుగుతున్న మహానాడుకు బయలుదేరి వెళ్ళారు. తూర్పు నియోజకవర్గం నుంచి మహానాడుకు వెళ్ళిన పార్టీ శ్రేణులకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మంగళవారం ఉదయం మహానాడు ప్రాంగణంలో స్వాగతం పలికారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లో నాయకులు, కార్యకర్తల వివరాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దగ్గర ఉండి నమోదు చేయించారు. మహానాడు ప్రాంగణంలో వీరికి కేటాయించిన ప్రదేశంలో వారు ఉండేలా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దగ్గర ఉండి చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశమని అన్నారు. అలాంటి పార్టీలో కార్యకర్తగా, ప్రజాప్రతినిధిగా తాను ఉండటం అదృష్టమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ పండుగ అని, అలాంటి మహానాడులో పాల్గొనడానికి ప్రతి ఒక్క పార్టీ నాయకుడు ఎంతో గర్వంగా, సంతోషంగా భావిస్తారని అన్నారు. మహానాడును కడపలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పార్టీ నిర్మాణం గురించే కాకుండా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి కూడా ఈ మహానాడులో కూలంకుషంగా చర్చిస్తామని అన్నారు.

### రూ.3 లక్షల విరాళం అందచేసిన 'గద్దె' దంపతులు

కడపలో జరుగుతున్న మహానాడు నిర్వహణకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రూ.2 లక్షలు, కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ లక్ష రూపాయలను విరాళంగా అందచేశారు. గద్దె రామమోహన్ దంపతులు మొత్తం రూ.3 లక్షలను మహానాడుకు విరాళంగా అందచేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య యోగం

- వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్....
- యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలు
- విజయవంతంగా యోగాంధ్ర మాసోత్సవాల ఏడో రోజు కార్యక్రమాలు



**విజయవాడ,ఆకాంక్ష :** మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం వేసే యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించి, జీవితంలో యోగాసనాల అభ్యసనను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద జరిగిన ఏడో రోజు యోగాసనాల కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులతో కలిసి యోగాసనాలను ప్రాక్టీస్ చేశారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ మార్గనిర్దేశనంలో యోగాసనాల అభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా వీఎంసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలని, ప్రతిఒక్కరూ యోగా, ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని, యోగాను నేర్చుకొని జీవితాంతం ఆచరించాలని సూచించారు. మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఇచ్చిన అమూల్య బహుమతి యోగా అని, ఇది కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి దృఢత్వం చేకూర్చుతుందని పేర్కొన్నారు. యోగాచరణను ఏదో ఒక్కరోజుకే పరిమితం చేయకుండా తమ జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా రోజువారీ పనిలో మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందన్నారు.జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం:ల్లా కలెక్టర్

## జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ, మానవహారం..






**మచిలీపట్నం, ఆకాంక్ష :** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ సర్కిల్ నుండి సాయిబాబా గుడి వరకు పెద్ద ఎత్తున యోగాంధ్ర సామూహిక ర్యాలీ చేద్దాం చేద్దాం యోగా చేద్దాం, సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే, యోగాతో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మిద్దాం, వంటి పలు యోగా నినాదాలతో ప్లకార్డులు పట్టుకొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ, అధికారులు, ఉద్యోగులు, యోగ గురువులు శిక్షకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రాణం ఉన్నంతవరకు ప్రాణాయామం చేద్దాం .. అవయవాలు ఉన్నంతవరకు ఆసనాలు వేద్దాం.. అంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యం పెంపొందించడం, తద్వారా ఆరోగ్యంపై ప్రజలు పెట్టే ఖర్చును తగ్గించడంతోపాటు, ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చులు తగ్గించి అభివృద్ధిని సాధించటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. యోగ ప్రక్రియ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ప్రతిరోజూ సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేసి పని ఒత్తిడిని అధిగమిస్తానని ఆయన తన స్వానుభవాన్ని పంచుకున్నారు. ప్రజలు యోగా విశిష్టతను గుర్తించి ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు.కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ మాట్లాడుతూ సమాజంలోని యువత యోగ సాధన పట్ల మక్కువ పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చని, తల్లితండ్రులు గురువులు తమ పిల్లలను యోగా వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ, బందరు ఆర్డీవో కే స్వాతి, జడ్పీ ఇన్చార్జి సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, హౌసింగ్ పీడీ వెంకటరావు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఐ ఆర్ సి ఎస్ కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ తదితర జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, యోగా గురువులు చింతయ్య, రమేష్, శిక్షకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఆయుష్ డాక్టర్లు, ఐ ఆర్ సి ఎస్ వాలంటీర్లు, క్రీడా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు:జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, ఆకాంక్ష :** కూచిపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన చాంబరులో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కూచిపూడి గ్రామం, నాట్యకళ అభివృద్ధి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి నాట్యకళకు మూల కేంద్రమైన కూచిపూడి గ్రామంలో నాట్యకళకు పునర్జీవం తీసుకురావడంతో పాటు ఆ గ్రామ ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కూచిపూడి గ్రామానికి వచ్చే ఔత్సాహికులు లేదా పర్యాటకులు ఒకటి రెండు రోజులు ఆ గ్రామంలో ఉండేందుకు వీలుగా విడిది గృహాలు, కమ్యూనిటీ హాల్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అక్కడికి వచ్చినవారు కూచిపూడి నాట్య దుస్తులను ధరించి సెల్ఫీలు, నాట్యం చేసే ఫోటోలు వీడియోలు తీసుకునేందుకు వీలుగా ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేయాలని సూచించారు గ్రామాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు ఆదాయ వనరులను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని, దీనిలో భాగంగా గ్రామస్తులు కూచిపూడి నాట్యకళకు అవసరమైన నాట్య వస్త్రాలు, గజ్జెలు, జడలు, గిల్టు నగలు తదితర వస్తువులు తయారు చేయుటకు వారికి అవసరమైన శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని, తద్వారా వారి జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఏపీ పర్యాటక శాఖ ఏడి లజ్వంతి నాయుడు, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మారాణి, జెడ్పీ ఇన్చార్జి సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా పర్యాటక అధికారి జి రామలక్ష్మణరావు, డి ఆర్ డి ఏ పిడి హరిహరనాథ్, మొవ్వ మండలం ఎంపీడీవో విమాదేవి, తహసిల్దార్ మస్తాన్ పాల్గొన్నారు.

# కోనేరు సెంటర్లో అల్పాహారం పంపిణీ చేసిన శ్రీ కామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘం.



**మచిలీపట్నం, ఆకాంక్ష :** శ్రీ కామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో అమావాస్య సెలవు దినాన్ని పురస్కరించుకొని మానేపల్లి దుర్గారావు నందూరి చంద్రమౌళి సౌజన్యంతో కోనేరు సెంటర్ లో స్వర్ణకారులు పురప్రజలకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వర్ణకారసంఘం నాయకులు గడ్డంరాజు మాట్లాడుతూ మచిలీపట్నం స్వర్ణకార సంఘం అధ్యక్షులు మానేపల్లి దుర్గారావు నేతృత్వంలో కోనేరు సెంటర్లో పుర ప్రజలకు అల్పాహారం అందించారన్నారు.కరోనా విపత్కర పరిస్థితిలో శ్రీ కామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘం సమాజ సేవలో నేను సైతం అంటూ పేదవారికి నిత్య అవసరాలు పంపిణీ చేసి కరోనా బారిన పడిన పేద ప్రజలకు తమ వంతు ఆర్థిక సాయంతో పాటు ఉచితంగా వైద్యాన్ని అందించి శ్రీకామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘం నాయకులు మానవత్వాన్ని చాటుకున్నారని గడ్డంరాజు పేర్కొన్నారు.శ్రీ కామాక్షి మచిలీపట్నం స్వర్ణకార సంఘం అధ్యక్షులు మానేపల్లి దుర్గారావు మాట్లాడుతూ అమావాస్య సెలవును పురస్కరించుకొని దాతల సహకారంతో ప్రతి అమావాస్యకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు ఈరోజు 500 మందికి పైగా అల్పాహారం పంపిణీ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార నాయకులు వాసా బత్తుల శ్రీనివాస్,శేషుబాబు,పెంటశ్రీను, దేవుకనకరత్నాచారి, గంగాధర్,రఘు, సాయి,గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడు ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది



**గుడివాడ, ఆకాంక్ష :** పనిచేసే నాయకుడు ఉంటే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆచరణలో చేసి చూపిస్తున్నారని గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. గుడివాడ పట్టణం 11వ వార్డుకు చెందిన పేద మైనార్టీ కుటుంబానికి మంజూరైన రూ.90వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను పార్టీ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, మైనార్టీ నాయకులు సయ్యద్ గఫార్,11వ వార్డు టిడిపి ఇంచార్జ్ సయ్యద్ జబిన్.టిడిపి కార్యాలయం ప్రజావేదికలో బాధిత కుటుంబ సభ్యురాలు షేక్ అబ్బాస్ బికు మంగళవారం ఉదయం అందచేశారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో గుడివాడ నియోజకవర్గంలో కోటిన్నర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి అంటే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పనితనానికి నిదర్శనం అన్నారు. ప్రజల మంచి కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దరఖాస్తు చేసుకున్న రోజుల వ్యవధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ నగదు మంజూరు అవుతుందంటే పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంత కట్టుబడి వుందో అర్థమవుతుందని రాంబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పుట్టి బాబురావు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పేర్ని



**మచిలీపట్నం, ఆకాంక్ష :** స్థానిక మచిలీపట్నం ఎనిమిదవ వార్డులో అనారోగ్య కారణాల వలన మరణించిన పుట్టి బాబురావు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మచిలీపట్నం వైఎస్ఆర్సిపి పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి.ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు కార్పొరేటర్ చిన్న తో పాటు కార్పొరేటర్స్ వైఎస్ఆర్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు నందమూరి తారక రామారావు జయంతి

## తెలుగుదేశం కుటుంబ సభ్యులు కదలి రండి, జయప్రదం చేయండి



**తనకల్లు, ఆకాంక్ష :** కదిరి నియోజకవర్గం శాసనసభ కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు బాలసముద్రం పంచాయతీ కొక్కంటి క్రాస్ చంద్రబాబునాయుడు కాలనీలో కేక్ కటింగ్ ఉంటుంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ సోంపల్యం నాగభూషణం కోరారు.

# ఘనంగా జనసేన పార్టీ మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు....

ప్రజా ప్రెస్ క్లబ్లో వేడుకలకు హాజరైన స్నేహిత బృందం



**తనకల్లు, ఆకాంక్ష :** మండల కేంద్రంలోని స్థానిక ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ కె.వి రమణ జన్మదిన వేడుకలను అత్యంత సన్నిహితుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. జన సైనికులు మాట్లాడుతూ ఆపదలో ఎన్ని కష్టాలు ఉన్న నేనున్నానని మండల వ్యాప్తంగా తిరిగి పార్టీ విజయానికి కృషి చేసినటువంటి జనసేన మండల పార్టీ నాయకులకు ముఖ్యంగా ఈరోజు పుట్టినరోజు జరుపుకున్న టువంటి జనసేన మండల అధ్యక్షులు ఏవి రమణ పుట్టినరోజు వేడుకలు ప్రజా ప్రెస్ క్లబ్ లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తోటి జనసైనికులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ చైర్మన్ బుగుడే గోవిందు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ సోంపాల్యం, రజక సాధికార సంఘం డివిజన్ అధ్యక్షులు మీరాసి వేమనారాయణ, నాగభూషణ, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,స్నేహితులు ప్రసాద్ రెడ్డి జక్కా,ముత్యాల రమేష్,పృథ్వి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ఆర్ యాప్ ను ప్రభుత్వం విరమించుకోవాలి



**ఆకాంక్ష :** సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 27మే సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండల్ కేంద్రం లో ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం విలేజి సెక్రెటరీ వాళ్లకు తీసుకొచ్చిన డిఎస్ఆర్ యాప్ ను తొలగించాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఉపతాహసిల్దార్ రాజు పటేల్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో గ్రామ కార్యదర్శిలకు డిఎస్ఆర్ యాప్ తీసుకురావడం పేస్ రీడింగ్ తంబు గ్రామ పంచాయతీ కార్యాలయం కి వచ్చిన తర్వాతే ఇతర పనులు పెట్టుకోవాలని ఈ యాప్ తీసుకోవడం సరైనది కాదు అందులో భాగంగా ఇంటింటికి చెత్తకొలత తీసుకోవాలని చెప్పడం సరైనది కాదు ఇప్పటికే కారదర్శులు ఇతర పనుల వల్ల ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగడం రేషన్ కార్డ్ ల కోస0 తహసీల్దార్ ఆఫీస్ తిరగడం ప్రభుత్వం ఇచ్చిన హౌసింగ్ వర్క్ ఉపాధి పని బ్యాంక్ పని శానిటేషన్ వాటర్ గ్రామపంచాయతీ వర్క్ నర్సరీ ఇంటి పన్నులు లాంటి అనేక పనులు ఇప్పటికే మీద వేసుకొని చేస్తున్న పరిస్థితి ఉంది ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకురావడంతో కార్యదర్శులపై పని భారం పెరుగుతుందని ప్రభుత్వం తీసుకొచ్చిన డి ఎస్ ఆర్ యాప్ ను వెంటనే విరమించుకోవాలని లేని ఎడల అన్ని ప్రజాసంఘాలను కూడగట్టుకొని వారికి మద్దతుగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘు స్వారాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర



**ఆకాంక్ష :** ది 27-05-2025 న సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ చింతకుంట్ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా యాత్ర కు ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలతారెడ్డి గారు మరియు సూర్యాపేట జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు మరియు బిజెపి కోదాడ నియోజకవర్గ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య మల్లె బోయిన వెంకటేష్ యాదవ్ సాతులూరి హనుమంతరావు, తాళ్ళ నరేందర్ రెడ్డి ,కొండా హరీష్ గౌడ్,వై వెంకట్ నర్సయ్య ,వై . రామారావు, పి రామారావు, సిద్దయ్య, యాకూబ్, వెంకటేష్ నాయక్, వీరేంద్రనాయక్, నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు ఈ తిరంగా యాత్ర మండల కేంద్రంలో రామాలయం నుండి చౌరస్తా వరకు చేసినారు ఈ కార్యక్రమానుద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షరాలు శ్రీమతి చల్లా శ్రీలతారెడ్డి గారు మాట్లాడుతూ ఈ దేశం ఈ రోజున ఈ విధంగా సుభిక్షంగా ఉందంటే మన సైనికుల యొక్క కృషిని వారి యొక్క జీవితాన్ని పణంగా పెట్టి భారత్ ని విజయదిశలో పయనిచ్చే విధంగా కృషి చేసినారని మరియు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి జిల్లా తిరంగా యాత్ర కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గతంలో ప్రపంచ దేశాలు మధ్య అనేక యుద్ధాలు జరిగినాయి భారత్ చైనా మధ్య, భారత్ పాకిస్తాన్ మధ్య, రష్యా ఉక్రెయిన్ మధ్య, అమెరికా వియత్నాం మధ్య, ఇజ్రాయిల్ గాజా మధ్య యుద్ధాలు నడిచిన కానీ ఎక్కడా కూడా లక్ష్యం చేరుకోలేదు ఏ దేశం కానీ ఈరోజున భారత్ ప్రపంచ దేశాల ముందు ఏదైతే ఏజెండా చూపించిందో అదే ఉగ్రవాదం నిర్మూలన విషయముపై తన ఏజెండాను సిందూర్ ఆపరేషన్ ద్వారా సాధించింది రోజున భారత్ యుద్ధనీతి దౌర్చనీతి రాజనీతి ముందు ప్రపంచ దేశాలు హర్షం వెలబుచ్చినాయి అన్నారు మరియు అమర వీర జవాన్లకు వందనం చేసారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో చాలామంది జాతీయవాదులు దేశభక్తులు పాల్గొని విజయవంతం చేసినారు

# యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం సొంతం మానసిక ఒత్తిడి దూరం:జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం, ఆకాంక్ష :** నిరంతర యోగ సాధన తో మానసిక ఒత్తిడి దూరం అవడమే కాక, శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను వారి యొక్క దినచర్యలో భాగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ నుండి సాయిబాబా గుడి వరకు జరిగిన యోగాంధ్ర సామూహిక ర్యాలీ నందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐఏఎస్ గారితో కలిసి జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు యోగా సాధన ఉపయోగాలకు సంబంధించిన ఫ్ల కార్డులను చేత బూని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున యోగాకు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించాలన్న పిలుపుమేరకు ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు యోగ సాధన యొక్క ఉపయోగాలను తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు.

**ఎస్పీ మాట్లాడుతూ**

యోగా సాధన చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను, విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. యోగ ప్రక్రియ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, తెలియజేస్తూ తన దినచర్యలో భాగంగా నిరంతరం సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేసి పని ఒత్తిడిని అధిగమిస్తానని తెలియజేసి ప్రజలందరూ కూడా వారి యొక్క మానసిక ఒత్తిడిని తొలగించుకునేందుకు యోగాను ఒక సాధనగా చేసుకోవాలని తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగాభ్యాసం చేయాలని, దాని ద్వారా ఒత్తిడిని అధిగమించడమే కాక ఏకాగ్రత కూడా పెరుగుతుందని విద్యార్థులకు యోగ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే.రాంజీ గారు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా గురువులు, శిక్షకులు, విద్యార్థులు క్రీడాకారులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కడప క్రికెట్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తాను



**విజయవాడకడప, ఆకాంక్ష :** కడప క్రికెట్ స్టేడియంలో జాతీయ క్రికెట్ మ్యాచులు జరిగే విధంగా చర్యలు తీసుకోవటంతో పాటు, స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి కడప పుట్టంపల్లె లోని కడప క్రికెట్ స్టేడియాన్ని మంగళవారం సందర్శించారు. కడప స్టేడియంకు విచ్చేసిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ కి కడప డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భరత్ రెడ్డి, సెక్రటరీ రెడ్డి ప్రసాద్, స్టేడియం కన్వీనర్ సంజయ్ కుమార్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఎంపి కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ను శాలువాతో సత్కరించారు. ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కడప క్రికెట్ స్టేడియం అంతా పరిశీలించారు. క్రీడాకారులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. వారికి కావాల్సిన సదుపాయాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు అనుగుణంగా అన్నీ సౌకర్యాలు కల్పించామనీ, మరిన్నీ మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణి చేసిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం.



**తనకల్లు, ఆకాంక్ష :** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీలో 57, 58,59 బూతుల్లో సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేసిన తనకల్లు హాస్పిటల్ గవర్నమెంట్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుముక కార్యకర్తలు వారి సంక్షేమ%శీ% చూసే బాధ్యత నారా లోకేష్ ది తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరూ చేసుకోవాలి చేసుకున్న సభ్యులు చనిపోతే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా నారా లోకేష్ ప్రతిష్టంగా తీసుకున్నారు అదేవిధంగా 27, 28, 29 కడపలో జరుగుతున్నటువంటి మహానాడు కార్యక్రమానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఈ సభ్యత్వ కార్డు ట్యాగ్ వేసుకొని రావాల్సిందిగా మరి మరి కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం,మీ రాశి వేమనారాయణ,మంజుల పిడుగు వెంకటరెడ్డి,మట్ట నాగరాజు, పులికంటి నరసింహులు, జమ్ము శివ, పెద్ద గోవిందు, నాగరాజు, పీజీ కిష్టప్ప,మహిళా నాయకురాలు జుబేద, ఫెరోజా,సుమ్య,నారాయణ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే పేదల జీవితాల్లో వెలుగులు : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- కడప మహానాడుకి హాజరైన ఎంపి కేశినేని శివనాథ్
- ఎంపి హెూదాలో మొదటిసారి మహానాడుకి హాజరు
- మహానాడు ఆర్థిక వనరుల కమిటీలో ఎంపి కేశినేని శివనాథ్ సభ్యుడు



**విజయవాడకడప, ఆకాంక్ష :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో పేద వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. కడప శివారు ప్రాంతమైన చెర్లోపల్లి లో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎంపీ హెూదాలో తొలిసారి హాజరయ్యారు. మహానాడు ప్రాంగణానికి వెళ్లే దారులు ట్రాఫిక్ జామ్ కావటంతో ఎంపి కేశినేని శివనాథ్ తోపాటు ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వెనిగండ్లరాము కాలిబాటన మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రాంగణంలో ఎంపి కేశినేని శివనాథ్ తన పేరు రిజిస్ట్రర్ చేయించుకొని మహానాడు కిట్ అందుకున్నారు. మహానాడు ప్రాంగణానికి చేరుకున్న ఎంపి కేశినేని శివనాథ్ కి ఎన్టీఆర్ జిల్లా తెలుగు తమ్ముళు ,,నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా నాయకులు, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియా తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడు ఈ సారి కడపలో నిర్వహించటం చాలా ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగుతమ్ముళ్ళు, నాయకులు, కార్యకర్తలతో కడప నగరం బంతిపూల వనంగా మారిందన్నారు. తెలుగుప్రజల ఆత్మగౌరవం నినాదంతో ఆంధ్రప్రదేశ్ కి దేశవ్యాప్తంగా ఎన్టీఆర్ గుర్తింపు తీసుకువస్తే, తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసం తో ఏ పనైనా దిగ్విజయంగా పూర్తి చేస్తారని ప్రపంచ స్థాయిలో తన విజనరీతో రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. మహానాడు ఆర్థిక వనరుల కమిటీలో సభ్యుడిగా వున్న ఎంపి కేశినేని శివనాథ్ మహానాడు ప్రాంగణంలో లక్షలాదిగా తరలివస్తున్న నాయకులు, కార్యకర్తల కోసం చేసిన ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకునే విధంగా ఈ మహానాడు తీర్మానం చేయబోతున్నట్లు తెలిపారు. అదే విధంగా మంత్రి నారా లోకేష్ పార్టీ అత్యున్నత పదవి లభించాలని పార్టీ శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలకు కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ కి ఏ పదవి కేటాయించినా ఆ పదవికే వన్నె తీసుకువస్తాడన్నారు. తెలుగుదేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలను సభ్యులుగా చేర్పించి మంత్రి నారా లోకేష్ ఒక రికార్డ్ క్రియేట్ చేశాడన్నారు. మంత్రి నారా లోకేష్ విషయంలో ఈ మహానాడులో టిడిపి శ్రేణుల ఆశ తీరుతుందనే ఆశాభావం ఎంపి కేశినేని శివనాథ్ వ్యక్తం చేశారు.

**అవనిగడ్డ, ఆకాంక్ష:** ఇటీవల మాతృ వియోగానికి గురైన అవనిగడ్డ గ్రామ ప్రముఖులు ముళ్ళపూడి శ్రీనివాసరావును నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు పరామర్శించారు. ఇటీవల శ్రీనివాసరావు మాతృమూర్తి ముళ్లపూడి సీతా మహాలక్ష్మి మృతి చెందగా ఆయనను పరామర్శించారు. సీతామహాలక్ష్మి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట కూటమి నాయకులు యలవర్తి చిన్నా, కూనపరెడ్డి చంద్రశేఖర్, గరికపాటి శ్రీనివాసరావు, టీసీ రేపల్లె రవీంద్ర, యలవర్తి ఆది, దేగల రాఘవ, కొండవీటి పాండురంగారావు, మైలా హరిబాబు ఉన్నారు.

**ముళ్లపూడి శ్రీనుకు పరామర్శ**



# ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత:ఎమ్మెల్యే ఏలూరి

## ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో అత్యవసర వైద్యానికి ఎల్.ఓ.సి ద్వారా రూ 6.75 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో అందజేసిన నాయకులు



**మార్టూరు, ఆకాంక్ష :** ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యతను ఇస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆపదలో అత్యవసర చికిత్స పొందుతున్న ఇరువురికి ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు ఆరు లక్షల 75 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాయకులు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బాధితులకు అందజేశారు.మార్టూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన సత్తెనపల్లి రవీంద్ర గుండెకు సంబంధించిన సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. అందులో భాగంగా మంగళగిరిలోని %చీ=×% మెడికల్ ఆసుపత్రిలో పరీక్షించిన చేయించుకోగా, వైద్యులు గుండె వేగంగా కొట్టుకుంటుందని నిర్ధారించారు. దీనికోసం గుండె పై భాగమున ఫేస్ మేకర్ అమర్చితే ఈ సమస్య తొలగుతుందని వైద్యులు సూచించారు. ( ఫేస్ మేకర్ అమర్చితే గుండె వేగాన్ని కంట్రోల్ చేయడానికి ఇది ఉపయోగ పడుతుంది). వీరు ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవారు కావడంతో, గుండెకు సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చులు పెట్టుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు మిన్నకంటి రవి , ఈ సమస్య ను వెంటనే ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకురావడంతో, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళగిరి %చీ=×% మెడికల్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడటం జరిగింది. పేషెంట్ సమస్య అడిగి తెలుసుకున్నారు. ఇది తీవ్ర సమస్యగా భావించి వెంటనే సీఎం రక్షణ నిధి నుంచి %ూాజ% ద్వారా 4లక్షల 50 వేల రూపాయలు చెక్కు రూపంలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఆపరేషన్ చేయించుకోలేని స్థితిలో ఉన్న సత్తెనపల్లి రవీంద్ర కు తను మంచి జీవితాన్ని గడపడానికి ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎమ్మెల్యే ఏలూరి పేషెంట్ యొక్క ఆర్థిక పరిస్థితిని చూసి, సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి సత్తెనపల్లి రవీంద్ర కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించి సీఎం రక్షణ నిధి నుంచి చెక్కు త్వరగా వచ్చేలాగా ఎంతో కృషి చేశారు.కారంచేడు మండలం కొడవలివారి పాలెం గ్రామానికి చెందిన కుమ్మరి శ్రావణ్ కుమార్. లివర్ సంబంధిత సమస్యతో భాదపడుతున్నాడు. ఒంగోలు లో కిమ్స్ హాస్పిటల్ లో మూడు రోజుల క్రితం పరీక్షలు చేయించుకోగ డాక్టర్లు లివర్ డ్యామేజ్ అయిందని నిర్ధారించారు. సుమారు 80% వరకు లివర్ డ్యామేజ్ అవ్వడం వల్ల లివర్ లో నీరు చేరటం తో, లివర్ ఇన్ఫెక్షన్ అయ్యింది. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. మూడు రోజుల నుంచి ఐసియు లో పెట్టడం జరిగింది. ఈయన ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవాడు. ఆపరేషన్ చేయించుకునే స్తోమత లేదు. పేషంట్ తరపు బంధువులు మరియు గ్రామ టీడీపీ నాయకులు కొసరాజు సురేంద్ర బాబు ఆదివారం సాయంత్రం ఇసుక దర్శి లోని క్యాంపు కార్యాలయనికి వచ్చి పేషంట్ పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సీఎంఓ తో మాట్లాడి సోమవారం సాయంత్రమే చెక్ వచ్చేలా ఎంతగానో కృషి చేయడం జరిగింది. ఈ విధంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధితుడికి ఒక్క రోజులోనే చెక్కు వచ్చే విధంగా విశేష కృషి చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తన వైద్యానికి అయ్యే ఖర్చుల కోసం సీఎం రక్షణ నిధి నుంచి 2 లక్షల 25 వేల రూపాయలను శాంక్షన్ చేపించిన చెక్కును మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఇవ్వటం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి ఈ సాయం ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని మరోసారి ఋజువు చేసింది. గత వైసిపి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద వచ్చే నిధులను ఆపివేసి పేద ప్రజలకు అన్యాయం చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ తిరిగి ప్రారంభించి ఎంతోమంది పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది. ఇప్పటివరకు పర్చూరు నియోజకవర్గంలో రెగ్యులర్ %జవీ=ఖీ% లు 709 మందికి 3 కోట్ల 89 లక్షలు వచ్చాయి.. అలాగె %ూాజ% లు 47 మందికి 1 కోటి 7 లక్షలు రూపాయల ఆర్థిక సాయం అందింది.. ఇలా రెండు కలిపి మొత్తంగా దాదాపు 5 కోట్లు రూపాయలు పర్చూరు నియోజకవర్గంలో వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ఆర్థిక సాయం అందింది.. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఇంత భారీ మొత్తంలో ఆర్థిక సాయం రావటానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి ఎంతగానో ఉంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సీఎంఓ కార్యాలయం వారితో మాట్లాడి, త్వరితగతిన బాధితులకు సాయం అందేలాగా చర్యలు తీసుకుంటున్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న పాలన:ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- కడప వేదికగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నాంది
- ప్రజాసంక్షేమ అభివృద్ధికి ఆరు శాసనాలు



**మార్టూరు, ఆకాంక్ష :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, కారణజన్ముడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నారని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కడప మహానాడు కమలాపురం ఇన్చార్జిగా కొనసాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలతో మహానాడుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల పండుగ మహానాడు అన్నారు. ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం ప్రతి ఏటా నిర్వహించే మహానాడు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కడప గడ్డ వేదికగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి ఈ వేదిక ద్వారా పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. యువ నేత మంత్రి నారా లోకేష్ మహానాడు నా తెలుగు కుటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రకటించారని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర స్థితిగతులను మారుస్తుందని ఆయన వెల్లడించారు.తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని , సీఎం చంద్రబాబు తెలుగుజాతి అభ్యున్నతి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పేదలను సంపన్నులుగా చేసేందుకు, అన్నదాతలను రారాజుగా నిలిపేందుకు నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.నా తెలుగు కుటుంబం పేరుతో యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన 1. తెలుగు జాతి విశ్వఖ్యాతి, 2. పేదలకు సేవలో సోషల్ రీయింజినీరింగ్స్ , 3. స్త్రీ శక్తి, 4. అన్నదాతకు అండగా, 5. యువగళం, 6. కార్యకర్తే అధినేత శాసనాలు దేశానికే దిక్సూచిగా ఆదర్శంగా మారనున్నాయన్నారు. కడప గడ్డపై మహానాడు ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు.



# నవయుగ వైతాళికుడు సురవరం

**హైదరాబాద్,మే27(ఆకాంక్ష):** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు వర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సిఎం కెసిఆర్ సహా మంత్రులు తెలువర్సిటీకి పేరు పెడతామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగు వర్‌ఇసటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. దసాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు. తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడానికి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందు తోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ 'రామాయణ విశేషాలు' అన్న గ్రంథాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివరించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.

# సిఎంను కలవడానికి వెళితే అరెస్టులా

## సర్పంచ్‌ల అరస్ట్ అక్రమం: సర్పంచ్‌ల ఫోరమ్

**బచ్చన్నపేట,మే27(ఆకాంక్ష):** ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని జనగామ జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ప్రభుత్వం పేపర్ ప్రకటనకే తప్ప ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వచ్చే సర్పంచులను ఎక్కడికి అక్కడ అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అరెస్ట్ అయినవారిలో వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, మునిని సునీత రాజు గౌడ్, ఎండీ కలిలా బేగం ఆజాం, తాతిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి, పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

# అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి

**కడప,మే27(ఆకాంక్ష):** భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం. మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయండని, డిజిటల్ కరెన్సీ తేవాలని పధాని నరేంద్ర మోడీని కోరా. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

**ఆకాంక్ష :** విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు. ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

## యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి.



**కర్నూలు జిల్లా/కర్నూలు ఆకాంక్ష మే 27:** యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర- 2025,యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సూచించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకొనుటకు మన జిల్లాలో యోగ %ఝఎజూఖఅస్త్రఅ% నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు. యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లుస్సర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గం లో ఉన్న 7మండలాల ఎంపిడివోలు, ఎమ్మార్వో లతో సమీక్ష నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



**ఏలూరు జిల్లా /బర్రింకాలపాడు/పోలవరం ఆకాంక్ష మే 27 :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని 7మండలలైన పోలవరం, బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, టి.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు లకు చెందిన ఎంపిడివోలు, ఎమ్మార్వో లతో మంగళవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయన క్యాంపు కార్యాలయం లో సమీక్ష నిర్వహించారు. మండల స్థాయి లో జరుగుతున్న అభివృద్ధి, అలాగే సమస్యలపై అధికారులతో చర్చించారు. పలు విషయాలలో అధిజారులు జాప్యం చేస్తున్నారని ఎటువంటి జాప్యం చేయకుండా ప్రజలకు అధికారులు చేరువలో ఉండాలన్నారు.సమస్యలు పరిష్కరించే విధం గా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం మార్గం చూపించాలని అన్నారు.

## అంకాల పరమేశ్వరి జాతరలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల నాయకులు.



**చిత్తూరు జిల్లా / బంగారుపాళ్యం ఆకాంక్ష మే 27 :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం నలగాంపల్లి పంచాయతీ పరిధిలోని మదుపోలూరు గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న వసంతాపురం గ్రామంలోని అంకాల పరమేశ్వరి జాతరలో బంగారుపాలెం మండల టిడిపి యూత్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పి.శివరాజు అమ్మవారికి పూజలు నిర్వహించి పొట్టేళ్లు బలి అర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువత దుర్గాచౌదరి,అనిల్ కుమార్, వినయ్,యశ్వంత్,దినకర్, మురళి,సాయి తదితరులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త పూజారి శివాజీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పాసైన విద్యార్థినిని ఫెయిల్ చేశారు

**పులివెందుల మే 27 ఆకాంక్ష :** పదో తరగతిలో ఓ విద్యార్థిని పాసైనప్పటికీ ఫెయిల్ అయిన ఉదంతం కడప జిల్లా ఎర్రగుంట్లలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఎర్రగుంట్ల హైస్కూల్లో జి. మోక్షిత పదో తరగతి చదివింది. మార్చిలో పరీక్షలు రాయగా అన్ని సబ్జెక్టుల్లో 90శాతం మార్కులు వచ్చాయి. సోషల్లో 21 మార్కులే రావడంతో రీవాల్యుయేషన్ చేయించారు. ఈక్రమంలో ఆమెకు 84 మార్కులు వచ్చాయి. కొందరి నిర్లక్ష్యంతో తాను ఐఐటీ, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల్లో చేరే అవకాశం కోల్పోయానని మోక్షిత ఈ సందర్భంగా వాపోయింది.

# యోగా సాధన ద్వారా ఆరోగ్యం

**నగర పాలక కమిషనర్ రవీంద్రబాబు.**



**కర్నూలు జిల్లా/కర్నూలు ఆకాంక్ష మే 27:** ఐయోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీ ని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు, డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి

- పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి
- శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు జిల్లా/ కర్నూలు, ఆకాంక్ష మే 27:** శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు...శిశు గృహ అంతా కలియ తిరిగారు..లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు... శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు.. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు. కలెక్టర్ శిశు గృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు..







## ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా

# అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- తూకాల్లో తేడాలు ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు జిల్లా/ కర్నూలు మే 27:** ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు..అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు....తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్ధవంతంగా అమలు చేయాలి



**కర్నూలు జిల్లా/కర్నూలు,అమరావతి మే 27:** జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, %వ్రా+% కనెక్షన్లు, వ్యవసాయ. విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు, ఆయుష్ శాఖ ద్వారా పోషణ వాటికలు, నైపుణ్య అభివృద్ధి, నూతన వ్యవసాయ విధానాలకు ప్రోత్సాహం, పశు సంవర్ధక కార్యక్రమాలు, మత్స్య సంపద అభివృద్ధి, ఇంటర్నెట్ సేవలు తదితర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జూన్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17 శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి జెడ్పి సీఈవో నాసారరెడ్డి హౌసింగ్ పీడీ చిరంజీవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఎల్ డి ఎం రామచంద్రరావు, డిఎంహెచ్వో శాంతి కళ, ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఎస్ ఓ రఘువీర్, డిఎం సివిల్ సప్లైస్ నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు ముమ్మరంగా చేపట్టండి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
- పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి
- స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి
- యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల జిల్లా/నంద్యాల,అమరావతి మే, 27 :** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్హెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికపుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇన్లైన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డిలు, ఎంఆర్సిలను కలెక్టర్ ఆదేశించారు. సోక్ పిట్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడ్తూరు మండలాల్లో ఎక్కువగా అనుమతలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి కొత్తగా బిసి వసతి గృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వాటర్ క్వాలిటీ రిజెక్టేడ్ రికార్డ్స్ కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఎల్హెచ్పి లాగిన్ లో వచ్చిన వివరాలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చూడాలన్నారు. అదే విధంగా ఈఓఆర్డిలు ఒక గ్రామాన్ని తనిఖీ చేసి మరుసటి సమావేశం నాటికి పిఆర్ వన్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణపై మార్చి, ఏప్రిల్ మాసంలో సిఎం కార్యాలయం నుండి వచ్చిన నివేదిక ఆధారంగా కొత్తపల్లి, బనగానపల్లె, ప్యాపిలి, మిడ్తూరు తక్కువ శాతం సేకరిస్తున్నాయని మరుసటి సమావేశం నాటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఈఓఆర్డిలను హెచ్చరించారు. క్లాప్ మిత్రాలు తెస్తున్న తడి, పొడి చెత్త వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు 68 స్థలాలు గుర్తించాలని సదరు విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగులందరూ తప్పనిసరిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈఓఆర్డిలను ఆదేశించారు. అనంతరం పిఆర్ వన్ యాప్ ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్డిలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.



### పాపుదేశివారి కండిగ గ్రామంలో వినాయక స్వామి గుడిలో ఉండి పగలగొట్టి 2000 రూపాయలు దొంగతనం చేసిన దొంగలు.



**చిత్తూరు జిల్లా/బంగారుపాలెం ఆకాంక్ష మే 27** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం నలగాంపల్లి పంచాయతీ పాపుదేసివారి కండ్రిగ గ్రామం ముందర వినాయక స్వామి గుడి కలదు. ఈ గుడికి పూజారిగా ప్రభు స్వామిని ఆ గ్రామస్తులు నియమించారు. స్వీపర్గా చెల్లెమ్మ అను ఆమెను నియమించడం జరిగింది. రోజు గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మల్లేశ్వరం గ్రామానికి చెందిన డి ఉమామహేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 31-03-2023 వ తేదీన రాత్రి 10 గంటలకు గుడి మూసి అందరూ వారి ఇళ్లకు వెళ్లడం జరిగింది. మరుసటి రోజు 01-04-2023 వ తేదీ ఉదయం స్లీపర్ చెల్లెమ్మ వెళ్లి చూడగా, వినాయక స్వామి గుడిలో ఉండి పగలకొట్టడం చూసి పూజారి ప్రభు స్వామికి, మల్లేశ్వరం గ్రామానికి చెందిన ఉమా మహేశ్వర్ కి చెల్లెమ్మ తెలిపింది. వారు వచ్చి చూడగా మార్చి 31న రాత్రి ఎవరో గుర్తుతెలియని దొంగలు వచ్చి ఉండి పగలగొట్టినట్లు వారు నిర్ధారించారు. వెంటనే మల్లేశ్వరం గ్రామానికి చెందిన డి ఉమామహేశ్వర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చూడగా అందులో దొంగలు 2000 రూపాయలు అపహరించుకొని వెళ్లినట్లు గ్రామస్తులు పోలీసులకు తెలిపారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంతం మానసిక ఒత్తిడి దూరం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్.



**కృష్ణాజిల్లా, ఆకాంక్ష మే 27 :** నిరంతర యోగ సాధన తో మానసిక ఒత్తిడి దూరం అవడమే కాక, శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను వారి యొక్క దినచర్యలో భాగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఐపిఎస్ అన్నారు. యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ నుండి సాయిబాబా గుడి వరకు జరిగిన యోగాంధ్ర సామూహిక ర్యాలీ నందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐఏఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ యోగా సాధన ఉపయోగాలకు సంబంధించిన ఫ్ల కార్డులను చేత బూని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.


**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున యోగాకు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించాలన్న పిలుపుమేరకు ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు యోగ సాధన యొక్క ఉపయోగాలను తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు.

**ఎస్పీ మాట్లాడుతూ**

యోగా సాధన చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను, విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. యోగ ప్రక్రియ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, తెలియజేస్తూ తన దినచర్యలో భాగంగా నిరంతరం సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం చేసి పని ఒత్తిడిని అధిగమిస్తానని తెలియజేసి ప్రజలందరూ కూడా వారి యొక్క మానసిక ఒత్తిడిని తొలగించుకునేందుకు యోగాను ఒక సాధనగా చేసుకోవాలని తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగాభ్యాసం చేయాలని, దాని ద్వారా ఒత్తిడిని అధిగమించడమే కాక ఏకాగ్రత కూడా పెరుగుతుందని విద్యార్థులకు యోగ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే.రాంజీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా గురువులు, శిక్షకులు, విద్యార్థులు క్రీడాకారులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోదావరిలో 8మంది గల్లంతవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోంమంత్రి అనిత



**అమరావతి, ఆకాంక్ష మే 26 :** బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయిన ఘటనపై హోంమంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ కృష్ణారావుతో హోంమంత్రి అనిత ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరిలో దిగి గల్లంతైనట్లు కలెక్టర్... హోంమంత్రికి వివరించారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఏపీఎస్డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారితోనూ హోంమంత్రి అనిత ఫోన్ చేసి మాట్లాడి అప్రమత్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి భద్రత బలగాల ద్వారా సత్వరం గాలింపు చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.